జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 5-3-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 265 పేజీలు: 4 వెల : రూ.7

# రానున్నది.. వైసీపీ ప్రభుత్వమే

- రాష్ట్రంలో అరాచక పాలన
- తొమ్మిది నెలలైన హామీలు నెరవేర్చని కూటమి ప్రభుత్వం
- చంద్రబాబు ప్రజావిశ్వాసం కోల్పోతున్నారు
- అందరం కలిసి పనిచేద్దాం
- రానున్నది వైసీపీ ప్రభుత్వమే
- వైసీపీ సమావేశంలో రీజినల్ కోఆర్డినేటర్ కన్నబాబు, పార్టీ జిల్లా అధ్యక్షుడు కృష్ణదాస్



**శ్రీకాకుళం, మార్చి4 (వార్త):** రానున్న ఎన్నికల్లో వైసీపీదే విజయమని, అందరూ కలిసికట్టుగా పనిచేద్దామని వైసీపీ రీజినల్ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు అన్నారు. మంగళవారం జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాసు, జడ్పీ చైర్ పర్సన్ పిరియా విజయ, మాజీ మంత్రి అప్పలరాజు, పార్టీ సీనియర్ నాయకుడు పేరాడ తిలక్, తదితర నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు మాయమాటలతో మళ్లీ మోసపోయామని ప్రజలు ఓ నిర్ణయానికి వచ్చేశారన్నారు. ఎన్నికల ముందు లేనిపోని హామీలు ఇచ్చి నెరవేర్చడంలో విఫలమవుతున్నారని, దీన్ని కప్పి పుచ్చుకునేందుకు వైసీపీ శ్రేణులపై కక్ష సాధింపునకు పాల్పడున్నారన్నారు. ఇలాంటి తాటాకుల చప్పులకు ఎవరుభయపడేది లేదన్నారు. కూటమి ప్రభుత్వం వారి తీసిన గొయ్యను వారే తవ్వకుంటున్నారని ఎద్దేవా చేశారు. జైలుకు పంపితే భయపడి పారిపోయే వ్యక్తులు వైసీపీలో ఎవరు లేరన్నారు. తొమ్మిదినెలలోనే ప్రజాగ్రహాన్ని కూటమి సర్కార్ ఎదురొంటోందని, ప్రజలు అనేక ఇబ్బందులతో సతమతమవుతున్నారని అందుచేత సమన్వయంతో ఐకమత్యంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందంటు పిలుపునిచ్చారు. వ్యాపారాలు చేసిన వారు మన పార్టీలో ఉంటే ఈ రోజు సమావేశానికి ఇంతమంది వచ్చేవారు కాదని ప్రజలకు సేవ చేయాలనే దృక్పదంతో అందరు ఉన్నామన్నారు. అధికారం కోసం చంద్రబాబు ఢిల్లీలో వడిగాపులు కాయడం తిట్టిన నోటితోనే బతిమలాడుకోవడం.. బీజేపీతో జత కట్టి కూటమిలో చేరి, పవన్ కళ్యాణ్ తో కలిసి పోటీ చేశారంటే జగన్‌కు భయపడి అనే విషయం మనం మర్చిపోరాదన్నారు. జగన్ 2024లో గెలుస్తారని ఎన్నో సర్వే సంస్థలు చెప్పాయని కొన్ని సమీకరణలతో తేడా వచ్చిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీతో సహా అన్ని పార్టీల నాయకులూ రోడ్డు మీదకు రావడానికి రెండేళ్లు పట్టిందన్నారు. స్థానిక సంస్థలో పోటీకీ టీడీపీకి అభ్యర్థులు దొరకలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. అలాంటిది ఏడాది తిరగక ముందే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజాగ్రహం ఎదుర్కొంటోందని వారి పాలన అద్దం పడుతుందన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి మద్దతు అభ్యర్థి ఓటమికి ప్రజా వ్యతిరేకతే కారణమనేది తేలిపోయిందన్నారు. బలమైన నాయకుడు జగన్ అని తెలిపారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కళ్యాణ్ మాటలు, హామీలను విశ్వసించడంలేదన్నారు. శ్రీకాకుళం, విజయనగరం జడ్పీ చైర్ పర్సన్ విజయా, మజ్జి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు కృష్ణదాసు, టెక్కలి ఇన్ చార్జీ తిలక్ తో పాటు మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడుతు కూటమి ప్రభుత్వంలో కొనసాగుతున్న అరాచక పాలనను ప్రజలందరు గమనిస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి మాటకు కట్టుబడిన వ్యక్తి అన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టో అమలు చేసి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందారన్నారు. కూటమి ప్రభుత్వం పతనం ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికలతోనే ఆరంభమైందని ఎద్దేవా చేశారు. ఎన్నికల హామీలు నెరవేర్చడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. ఉద్దానంతో పాటు అన్ని ప్రాంతాలను అన్ని వర్గాలను ఆదుకునే వ్యక్తి జగన్ అన్నారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దుకుంటామని చెప్పిన దమ్మున్న వ్యక్తి జగన్ అని గుర్తు చేశారు. వైసీపీ శ్రేణులకు అసలు సహకరించేది లేదని 40 ఏళ్ల అనుభవం ఉన్న వ్యక్తి ఇలాంటి స్టేట్మెంట్ ఇవ్వడం ఆయన మానసిక స్థితిని తెలియజేస్తోందని చంద్రబాబు వ్యాఖ్యలను ఖండించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు రెడ్డి శాంతి, గొర్లె కిరణ్ కుమార్, వైసీపీ సీనియర్ నేతలు పేరాడ తిలక్, అంధవరపు సూరిబాబు, మామిడి శ్రీకాంత్, చింతాడ రవికుమార్, అంధవరపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అనుమతుల్లేకుండా సెలవులివ్వొద్దు



- ముందస్తు అనుమతి లేకుండా సెలవులు తీసుకుంటే రెగ్యులరైజ్ చేయొద్దు
- నియోజకవర్గాల అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయండి
- వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ఎక్కువ సేవలు అందేలా చూడాలి
- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులకు ఆదేశం

**శ్రీకాకుళం, మార్చి4 (వార్త):** గ్రామ సచివాలయ ఉద్యోగులు ముందస్తు అనుమతి లేకుండా సెలవుపై వెళ్ళిన సెక్రటేరియట్ సిబ్బంది సెలవులను సంభందిత జిల్లా అధికారులు రెగ్యులరైజ్ చేయరాదని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులకు ఆదేశించారు. 90 శాతం కన్నా సచివాలయ సిబ్బంది హాజరు తగ్గరాదన్నారు. నియోజకవర్గాల అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. మంగళవారం జాయింట్ కలెక్టరు ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ,జిల్లా అధికారులతో కలసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో కలెక్టర్ కార్యాలయం నుండి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టులు లక్ష్యాలు సత్వరమే పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశిం చారు. పిఎంఎవై2.0 దరఖాస్తు చేసు కున్నవారు 41862 మంది ఉన్నట్లు హౌసింగ్ పథక సంచాలకులు నగేష్ తెలియజేశారు. ప్రభుత్వ ప్రైవేట్ ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించే కార్యక్రమా లకు సంభందించి సర్వే 8 నుండి 18 లోపు పూర్తి చేయాలని, నిరుపేదలును గుర్తించడానికే ఈ సర్వే ఉపయోగ పడుతుందని వివరించారు. ఐవిఆర్ఎస్ (ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం), క్యు ఆర్ కోడ్, కాల్స్ వంటి విధానాల ద్వారా సర్వేలలో సానుకూల ప్రజా దృక్పథం రావాలని, ప్రజా సానుకూల దృక్ప థంలో మంచి ఫలితాలు కొరకు ప్రతి శాఖ నోడల్ అధికారిని నియమించాలని, ప్రజలకు అందే సేవలలో లోపాలను గుర్తించి సరైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ఎక్కువ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవిలో తాగు నీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిధులు కొరత లేదన్నారు. ఎవరైనా రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని ఆర్ఎస్కే వారీగా లిస్ట్ ఇస్తే వారికి ధాన్యం సేకరణకు అనుమతి మంజూరు చేస్తామని జాయిం ట్ కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, జడ్పీ సీఈఓ శ్రీధర్ రాజా, సిపిఓ లక్ష్మి ప్రసన్న, వ్యవసాయ శాఖ అధికారి కోరాడ త్రినాధ స్వామి, డిఆర్డిఏ పీడి కిరణ్ కుమార్, హౌసింగ్ పీడి నగేష్, ఆర్ అండ్ బి ఎస్ఈ జాన్ సుధాకర్ తదితరులు హాజరయ్యారు.

# వ్యాన్ చోరీ

**సంతబొమ్మాళి, మార్చి 4 (వార్త):** చిన్న మర్రిపాడు గ్రామంలో పట్టపగలే సరకుల వ్యాన్ చోరీకి గురైంది. బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. సంతబొమ్మాళి మండలం కొల్లిపాడు గ్రామానికి చెందిన కారంగి జంగమయ్య వ్యాన్‌లో కార్మికులను తీసుకొచ్చి చిన్న మర్రిపాడులో సీసీ రహదారి పనులు చేపడుతున్నారు. చోదకుడు వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపి టీ తాగుతున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు నౌపడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై జి.నారాయణస్వామి పేర్కొన్నారు.

# ఉద్యోగాలిప్పిస్తామని మోసగించారు

**టెక్కలి, మార్చి 4 (వార్త):** రైల్వేలో తమ బిడ్డలకు ఉద్యోగాలిప్పిస్తామని టెక్కలికి చెందిన ఇద్దరు మహిళలు తమను మోసగించారని సంతబొమ్మాళికి చెందిన పందిరి సన్యాసమ్మ మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి వద్ద మొరపెట్టుకున్నారు. రూ.18 లక్షలు తమ వద్ద తీసుకున్నారని వాపోయారు. ఇంటిని, బంగారాన్ని అమ్మేసి డబ్బులిచ్చామని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం చేయాలని కోరారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఆర్డీవో తెలిపారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## మందసలోనే ఐటీడీఏ ఏర్పాటు చేయాలి



**మందస, మార్చి 4(వార్త):**మందసలోనే ఐటీడీఏ ఏర్పాటు చెయ్యాలని ఆదివాసీ వికాస పరిషత్ అధ్యక్షుడు సవర జగన్ కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మందస వెలుకబడిన ప్రాంతమని, గిరిజన పంచాయతీలు ఎక్కువగా ఉన్నాయన్నారు. అదే విధంగా ప్రభుత్వ స్థలాలు, వైటీసీ వంటి భవనాలు ఉన్నాయని, మందసలో ఐటీడీఏ ఉప కార్యాలయాలు కూడా ఉన్నాయన్నారు. మందసలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తే భవనం నిర్మాణ ఆర్థిక భారం కూడా ప్రభుత్వానికి తగ్గుతుందన్నారు.గత ఎన్నికల ప్రచారంలో ప్రజా ప్రతినిధులు హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చలన్నారు. గిరిజన అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని, అన్ని విధాలా అర్హత కలిగిన మందసలోనే ఐటీడీఏ ఏర్పాటు చేయాలని, లేకపోతే నిరసనలు చేపడతామన్నారు.

# మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి**

**ఆర్.సన్యాసినాయుడు**




**శ్రీకాకుళం, మార్చి 4(వార్త):** ప్రతి మహిళా ఉద్యోగి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, వాటిని సామాన్య ప్రజలకు చేరేలా కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గౌరవ ఆర్. సన్యాసి నాయుడు అన్నారు. ఐసిడిఎస్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లాలో వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు ప్రస్తుతం జరుగు తున్న నేరాలు, వాటికి విధిస్తున్న శిక్షలు, చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్. సన్యాసినాయుడు మాట్లాడుతూ నేడు సమాజంలో బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలపై చట్టాలకనుగుణంగా పోలీసులు విచారణ చేపట్టాలన్నారు. కొత్త చట్టాలు వివరించారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికా రిణి శాంతిశ్రీ మాట్లాడుతూ గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం 2005 అక్టోబర్ 26, 2016 నుండి అమల్లోకి వచ్చింది. భర్త లేదా పురుష లైవ్-ఇన్ భాగస్వామి లేదా అతని బంధువుల చేతుల్లో హింస నుండి భార్య లేదా మహిళా లైవ్-ఇన్ భాగస్వామికి రక్షణ కల్పించడం ఈ చట్టం లక్ష్యం. దత్తత తీసుకున్న సోదరీమణులు మరియు తల్లులతో సహా సోదరీమణులైన మహిళలకు చట్టం రక్షణ కల్పిస్తుందన్నారు. సమాజ సేవకులు హరికా ప్రసాద్, పిఓఐసి మెట్ట మల్లేశ్వరరావు, బాల్య వివాహ చట్టంలో ఉన్న పలు అంశాలు వివరించారు. బాల్య వివాహలు చేయడం నేరం, బాలికలకు మానసిక పరిపక్వం వచ్చిన తరువాతే వివాహం చెయాలి, బాలికలో పూర్తి స్థాయిలో అవయువాలు పరిపక్కవత చెందవు. లేకపోతే బాలిక చాలా అనారోగ్యానికి గురి అవుతారు, అంతే కాకుండా పుట్టేపిల్లలలో పలు లోపాలు ఉత్తన్నమవుతాయన్నారు. బాల్య వివాహలకు పాల్పడుతున్న బాలిక, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహలు చేయడం వలన వచ్చే పలు సమస్యలు వివరించారు. విభిన్న ప్రతిభా వంతులు ప్రాజెక్ట్ అధికారిణి కవితా, ఐసిడిఎస్ నోడల్ అధికారిణి మణెమ్మ, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ లక్ష్మి, పిఓఐసి మెట్ట మల్లేశ్వర రావు, పిఓఎన్ఐసి లక్ష్మునాయుడు, ఐసిడిఎస్ కార్యాలయ సిబ్బంది, బాలికలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఓపెన్ కబడ్డీ పోటీల్లో జెస్సీ జట్టు జయభేరి



**పలాస, మార్చి 4(వార్త):** బొడ్డపాడు యువజన సంఘం 71వ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి ఓపెన్ కబడ్డీ టోర్నమెంట్ అంగ రంగ వైభోవంగా నిర్వహించడం నిర్వహించారు. ఈ పోటీలలో జెస్సి కబడ్డీ టీమ్ ప్రథమ స్థానం కైవసం చేసికోగా వారికి రూ.40,000లు, షీల్డ్ ఈ బహుకరణ జెస్సి ఈవెంట్స్, శ్రీ కామేశ్వర ఎర్త్ మూవర్స్ ఎండి కిక్కర ఢిల్లీరావు స్పాన్సర్ చేశారు. ఈ ప్రైజ్ బొడ్డపాడు యువజన సంఘం అధ్యక్షులు తామాడ క్రాంతి చేతులమీదుగా బహుకరించడం జరిగింది. ద్వితీయ బహుమతి బహడపల్లి టీం కెప్టెన్ కు జట్టు కు నగదు 30,000, షీల్డ్ ప్రవాస బొడ్డపాడు వాస్తవ్యులు అండమాన్ సీసీడబ్ల్యూఎస్ డైరెక్టర్ బొడ్డు రామారావు అందజేశారు. ఈ ప్రైజ్ జైభీమ్ యువజన సంఘం అధ్యక్షులు కిక్కర ఢిల్లీరావు చేతుల మీదుగా అందివ్వడం జరిగింది. తృతీయ బహుమతి వైజాగ్ వారియర్స్ వీరికి నగదు 20,000, షీల్డ్ పద్మనాభపురం వాస్తవ్యులు శ్రీ మణికంఠ ఎర్త్ మూవర్స్ ప్రొ కొండే యుగంధర్ స్పాన్సర్ చేసి అతను చేతుల మీదుగా అందజేశారు. చతుర్ధ బహుమతి విజయనగరం వీరికి నగదు 10,000, షీల్డ్ సాయినగర్ వాస్తవ్యులు అమరావతి ధాబా ఓనర్ కరగాన కుమార్ స్పాన్సర్ చేసిన ఈ ప్రైజ్ వారి ప్రథమ పుత్రుడు కరగాన సుధా చేతుల మీదుగా అందజేశారు. ఇక బెస్ట్ అవార్డ్స్ బెస్ట్ రైడర్ విజయనగరం వాసి ప్రసాద్ గెల్చికోగా ఈయన ప్రో కబడ్డీ లీగ్ లో తెలుగు టైటన్స్ కు సెలెక్ట్ అవ్వడం ఒక గమనార్హం. ప్రసాద్ కు బొడ్డపాడు యువజన సంఘం ప్రధాన కార్యదర్శి బొడ్డు జగన్ చేతుల మీదుగా అవార్డు అందజేశారు. బెస్ట్ డిఫెండర్ బహడపల్లి వాసి కోట పవన్ కు దక్కగా ఈయనకు ఫార్మర్ నేషనల్ ప్లేయర్ రెయ్య మోహన్ రావు చేతులమీదుగా అందజేశారు. బెస్ట్ ఆల్ రౌండర్ జెస్సి కబడ్డీ టీమ్ కు చెందిన పవన్ కు దక్కగా ఈయనకు బొడ్డపాడు యువజన సంఘం కార్యవర్గ సభ్యుడు బొడ్డు శ్రీనివాస్ చేతుల మీదుగా బహుకరించడం జరిగింది. మ్యాచ్ రిఫరీస్ అండ్ ఆల్ ఆఫీసియల్స్ అందరికి వ్యక్తిగత అవార్డ్స్ అందజేశారు. ఈ బహుమతుల పార్టీ కార్యక్రమంలో బి వై ఎస్ ప్రెసిడెంట్ క్రాంతి కుమార్ అధ్యక్షత వ్యవహరించిగా ముఖ్య అతిథి లుగా జె బి వై ఎస్ ప్రెసిడెంట్ కిక్కర ఢిల్లీరావు, అన్నదాత రైతు సంఘం అధ్యక్షులు రాజాం శ్రీనివాస్, పెద్దలు రాజాం గుణవంతు, బత్తిని వాసు, బొడ్డు సింహాద్రి, సైనిక్ యూనియన్ అధ్యక్షులు గౌరవ శ్రీ తామాడ రామారావు, మాజీ సర్పంచ్ తామాడ త్రిలోచనరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతనపల్లి గీతమ్మ, స్త్రీ విముక్తి మహిళా సంఘం అధ్యక్షరాలు రాజాం పద్మగ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ గర్తం తులసిరావు, బొడ్డు దుష్యంత్, యువజన సంఘం ఉప అధ్యక్షులు గుజ్జు దశరథరావు, ప్రధాన కార్యదర్శి బొడ్డు జగన్, కోశాధికారి తామాడ గంగయ్య, మాజీ అధ్యక్షులు నౌగాపు గంగాధర్, గేదెల జానికిరావు, బచ్చల శంకర్, జైభీమ్ సీనియర్ సభ్యులు పోతనపల్లి గణపతి, గర్తం ఈశ్వర్, పత్తిరి తాతారావు, బొడ్డు దుష్యంత్, గుజ్జు దుష్యంత్, పోతనపల్లి తాతారావు, కుత్తుమ్ హేమలయ్య,బుడత బాలరాజు, సార జోగారావు, కోనేరు లోకేష్, బైనపల్లి గణపతి,బుడత కాంతారావు, రాజాం జానికిరావు,తామాడ రామయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంనకు ఇంత దిగ్విజయంగా సాధించడానికి సహకరించిన జిల్లా కబడ్డీ అసోషియేషన్ అధ్యక్షులు గౌరవ శ్రీ యార్లగడ్డ వెంకన్న చౌదరి గార్కి బొడ్డపాడు యువజన సంఘం తరుపున ప్రత్యేక క్రీడాభివందనములు తెలియజేశారు. సెక్రటరీ చిరంజీవి మాష్టర్ మరియు జాయింట్ సెక్రటరీ మరియు రాష్ట్ర రిఫరీస్ సంఘం చైర్మన్ రాపాక అప్పలస్వామి కు ఆల్ ఆఫీసియల్స్ అందరికి పేరు పేరున ధన్యవాదములు తెలిపారు. క్రీడాకారులకు, క్రీడాభిమానులకు, వివిధ హెూదాలలో ఉన్న నాయకులకు, విరాళాలు అందించిన దాతలకు పేరు పేరున ధన్యవాదములు, అన్నపూర్ణశ్వేరుడు మామిడి తాతారావులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# ఎల్లమ్మ తల్లి జాతరకు పరిశుభ్రంగా ఉంచాలి




**పలాస, మార్చి 4(వార్త):**ఎల్లమ్మ తల్లి జాతరకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు ఆదేశించారు. శానిటేషన్ పర్యటనలో భాగంగా ఈనెల 8న జరుగు ఎల్లమ్మ జాతర ప్రదేశాన్ని బుధవారం పరిశీలించారు. కాశీబుగ్గ 15వ వార్డు తిలక్ నగర్లో రోడ్స్ స్వీపింగ్ ప్రక్రియను పరిశీలించి, పాత బస్ స్టాండ్ లో డంపర్ బిన్ను గార్బేజ్ ను కాంపేక్టర్ తో ఖాళీ తీయించారు . 13 వ వార్డు ఫిష్ మార్కెట్ వెనుక భాగంలో గల కాలువను, కాలువ పై అస్తవ్యస్తంగా ఉన్న కవర్ స్లాబ్స్ ను పరిశీలించారు. 24వ వార్డు జీడిపిక్క బొమ్మ సెంటర్ లో డ్రెన్ క్లియర్ చేయించారు.పలాస ఎల్లమ్మ వీధిలో ఈ నెల 8వ తేదీన జరగబోయే ఎల్లమ్మ తల్లి జాతర మహెూత్సవం (పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల (గ్రామ దేవత) సందర్భంగా, ఎల్లమ్మ తల్లి గుడి, ఆపరిసర ప్రాంతాలలో జరుగుతున్న ఇంజనీరింగ్, శానిటేషన్ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి, కాశీబుగ్గ పాత బస్ స్టాండ్ రోడ్లో గల అన్నా క్యాంటీన్ ను రోజువారి తనిఖీల్లో భాగంగా అల్పాహార ఫుడ్ సమయంలో తనిఖీ చేసి ఫుడ్ యొక్క నాణ్యత, రుచి చాలా బాగుందని కమిషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శేఖర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు ఉదయ్, వెంకటేశ్వరరావు, శానిటరీ సూపర్వైజర్లు పాల్గొన్నారు.



## జ్ఞానభారతిలో జాతీయ వ్యాకరణ పోటీలు

**ఇచ్ఛాపురం, మార్చి 4(వార్త):** స్థానిక జ్ఞాన భారతి పాఠశాలలో జాతీయ వ్యాకరణ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు ప్రత్యేక పోటీలను పాఠశాల కార్యదర్శి ముఖ్య కార్యనిర్వాహణాధికారి జోహార్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సుమారు 300 మంది కి పైగా విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కార్యదర్శి ముఖ్య కార్యనిర్వహణాధికారి జోహార్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థుల భాష నైపుణ్యాలను తెలుసుకునేందుకు ఈ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వ్యాకరణంలో వారి నైపుణ్యాలను మెరుగుపరుస్తామని అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులను అందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎగ్జిక్యూటివ్ ట్రస్టి వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఇందు భూషణ్ పండా, హెడ్ మిస్ట్రెస్ రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్, పి ఈ టి కైలాస్ పండా తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారవేత్త వడ్డి శంకరరావు మృతి



**మందస, మార్చి 4(వార్త):** మందసలోని కరణంవీధికి చెందిన వడ్డి శంకరరావు మరణించారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబానికి చెందిన ఆయనకు మందసలో మంచి గుర్తింపు ఉంది. స్వాతంత్ర్యపోరాటంలో శంకరరావు పెద్ద తండ్రి విశ్వనాథం పాల్గొన్నారు. స్వాతంత్ర్య పోరాటాల భావాలను పుణికి పుచ్చుకున్న వడ్డి కుటుంబం పలు దాన, ధర్మాలు, దాతృత్వాలు కూడా చేస్తోంది. శంకరరావుకు భార్య కస్తూరి, కుమారుడు రామకృష్ణ, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. శంకరరావు మృతిపై వైశ్య సంఘం ప్రతినిధులు, పలువురు పెద్దలు, స్థానికులు సంతాపం తెలిపి, ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## వైసీపీ గిరిజన విభాగం అధ్యక్షునిగా నీలకంఠం



**మందస, మార్చి 4(వార్త):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మందస మండల శాఖ గిరిజన విభాగం అధ్యక్షునిగా సవర నీలకంఠం (బిట్టుబాబు)ను పార్టీ నియమించింది. నీలకంఠం గిరిజన సమస్యలపై కూడా తరుచూ గళమెత్తుతుంటారు. మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు వద్ద ఆయనకు ప్రత్యేక స్థానం ఉంది. గిరిజన ప్రాంతాల్లో నీలకంఠానికి మంచి గుర్తింపు ఉంది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తనకీ పదవి రావడానికి కృషి చేసిన అప్పల రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకు పలువురు సర్పంచ్లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

## విద్యార్థినులకు వక్తృత్వ పోటీలు



**శ్రీకాకుళం, మార్చి 4(వార్త):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది మంగళవారం వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పాఠశాల, కళాశాల విద్యార్థినులకు మహిళా సాధికారత, సమానత్వం, హక్కులు తదితర అంశాలపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాఠశాల, కళాశాలల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సమాజంలోని మహిళలో ఆత్మస్థైర్యాన్ని, మహిళల శక్తిని, స్వీయ రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించడమే ప్రధాన ధ్యేయమని, మహిళా సమస్యల పరిష్కారంనకు విద్యార్థుల ఆలోచనలు, వారి నైపుణ్యం వెలికితీయడానికి వక్తృత్వ పోటీలు ఎంతగానో దోహదపడుతాయి. లింగ వివక్ష లాంటి మహిళా వ్యతిరేక చర్యలు రూపుమాపడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని, విద్యార్థులు అతిగా సెల్ ఫోన్స్ వాడరాదని, ఫోన్లో అనవసరమైన,తెలియని వాటి జోలికి వెళ్ళరాదని, సైబర్ నేరాల పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలన్నారు. సోషల్ మీడియాలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలియచేసారు. మహిళలు,చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు డయల్ 100,112 నెంబర్లకు కాల్ చేసి పోలీసులు సహాయం పొందాలన్నారు.

## సీపీఐ(ఎంఎల్) రాజకీయ శిక్షణ తరగతులు

**పలాస, మార్చి 4(వార్త):** బొడ్డపాడు గ్రామంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర స్థాయి కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఎంఎల్ లిబరేషన్ పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ వి.శంకర్ ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేశారు. కేంద్ర కమిటీ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి కామ్రేడ్ యన్ మూర్తి, సిపిఐ యం యల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ బుగతా బంగారాజు, కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ నాగమణి, సీనియర్ నాయకులు మద్దిల మల్లేశ్వరరావు, రాష్ట్ర నాయకులు హరనాథ్, సత్యన్నారాయణ, కిరణ్, రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరయ్యారు. కడప, అన్నమయ్య, ఎన్టీఆర్, తూర్పు గోదావరి, వెస్ట్ గోదావరి, విశాఖ, మన్యం జిల్లా, గుంటూరు, శ్రీకాకుళం జిల్లాల కార్యకర్తలు పాల్గొన్నారు. దేశం పరిస్తితులకు తగినట్లుగా పార్టీ ఎత్తు గడల పైన కార్యకర్తలకు తర్ఫీదు ఇచ్చారు. జరిగింది. జిల్లా నుంచి జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు, ఎఐకేయం జిల్లా నాయకులు మద్దిల రామారావు, ఎఐసిసిటియు నాయకులు దున్న శ్రీనివాస్, అద్యక్షుడు పోతనపల్లి కామేశ్వరరావు, దుష్యంత్ అప్పయ్య, అప్పారావు,పాపయ్య,దాలమ్మ జగదీష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# ఉపాధి నైపుణ్య కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**పలాస, మార్చి 4(వార్త):** పలాసలోని డాక్టర్. వి.కణితిస్ ప్రభుత్వ ఐటిఐలో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ సెంటర్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వల్ప కాలిక కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం ఇస్తున్నామని తెలిపారు. వెల్డింగ్, సి సి టివి టెక్నీషియన్ కోర్స్ లను ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ పైల జవహర్, , జిల్లా నైపణ్యాభివృద్ధి అధికారి (యు. సాయి కుమార్) ఒక ప్రకటనలో తెలయజేశారు. టెన్త్ ఉత్తీర్ణత లేదా ఆ పైన పాసైన విద్యార్హత కలిగి 18-30 ఏళ్ల లోపు వయసున్న అభ్యర్థులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్స్, పాస్పోర్ట్ ఫోటో, ఆధార్ జెరాక్స్ సెట్స్ తో హాజరు కాగలరని. వివరాల కోసం హబ్ కోఆర్డినేటర్ 6301046329 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.



## విద్యార్థులకు క్విజ్ పోటీలు

**మందస, మార్చి 4(వార్త):** జాతీయ వైజ్ఞానిక దినోత్సవం పురస్కరించుకుని మందస మండలం పరిధిలోగల వివిధ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు క్విజ్ నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి-1 ఎం.లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. పరీక్షా పత్రాన్ని కృష్ణాపురం పాఠశాల సహాయకుడు రాజాన పరమేశ్వర రావు ఆవిష్కరించారు. సెకండరీ స్థాయిలో డివిజనల్ లెవల్ కు ఎంపికైన హరిపురం ఉన్నత పాఠశాల విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులు ఉమారాజ్ ఎంఈఓ లక్ష్మణరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 ఎన్.తాంకేశ్వరరావు, హరిపురం హై స్కూల్ ప్లస్ పీజీటీలు మార్పు చక్రధరరావు, గున్న రమణబాబు, మండలంలో గల వివిధ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రాదమిక పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈ సర్వే పూర్తి చేయాలి




**పలాస, మార్చి 4(వార్త):** మున్సిపాలిటీలో ఎంఎస్ఎంఈ సర్వే పూర్తి చేయాలని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు.సర్వేల ప్రగతిపై సమీక్ష పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘ కార్యాలయంలో మంగళవారం ఆయన అడ్మిన్, ఎమినిటీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సర్వేను తొందరగా పూర్తి చేయాలని, సర్వేలపై అలసత్వం వహిస్తే తగు చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. సమావేశంలో రెవెన్యూ అధికారి ప్రభాకర్‌రావు, ఆర్ఐ అమర్, అడ్మిన్ కార్యదర్శులు, ఎమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సంగమేశ్వరుని హుండీ లెక్కింపు



**వంగర, మార్చి 4(వార్త):** మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సంగాం సంగమే శ్వరుని జాతర సందర్భంగా భక్తుల ద్వారా నగదు రూపంలో వచ్చిన కానుకలను మంగళవారం లెక్కించారు. ఏడు లక్షల 65 వేల 908 రూపాయలు ఆదాయం వచ్చిం దని ఆలయం ఈవో శ్యామలరావు, చైర్మన్ బోను ఆనంద్, సంగాం మాజీ సర్పంచ్ బొడ్రోతు శ్రీనివాసరావు, ఆలయ ప్రధాన అర్చకులు సిద్ధాంతం గణపతిరావు తదితరులు తెలిపారు.

## పెన్షన్ ఇప్పించరూ..!

**సంతబొమ్మాళి, మార్చి 4(వార్త): సంతబొమ్మాళి** పంచాయతీ నగిరిపెంట గ్రామానికి చెందిన పదిమంది లబ్ధిదారులు తమ పింఛన్లు ఆపేశారు ఇప్పించండి అంటూ ఎంపీడీవో జయంతి ప్రసాద్ ను మంగళవారం వేడుకున్నారు. ఈనెల 1వ తేదీన పింఛన్లు ఇచ్చి తమకు ఎందుకు ఇవ్వలేదో అర్థం కాలేదని లబ్ధిదారులు వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పింఛన్లు ఇప్పించాలని పింఛన్‌దారులు బి.సుజాత, ఆరంగి. ప్రకాష్, ఎస్.లక్ష్మి, జి.లోకనాథం, అప్పారావు, రాజు తదితరులు కోరారు.

## తలగాం పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో

**వంగర, మార్చి 4(వార్త):**మండలంలోని తలగాం పాఠశాలను ఎంఈఓ -1 ప్రవీణ్ కుమార్ మంగళవారం నాడు సందర్శించి పరిశీలించారు. విద్యార్థులకు జరుగుతున్న పరీక్షను పరిశీలించారు. తదుపరి ఉపాధ్యాయులకు విద్యార్థులు చదువులపై కొన్ని సూచనలు సలహాలు తెలియజేశారు.



# జిల్లాలో ఐటీడీఏ పీవో.. సుడిగాలి పర్యటన

**మందస, మార్చి 4(వార్త):** సీతంపేట ఐటిడిఏ పీవో సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి జిల్లాలో మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మెలియాపుట్టి మండలంలోని ఎర్రమానుగూడ, సవర చీడిపాలెం, నందలపాడు గ్రామాల్లో చేపడుతున్న మల్టీపర్పస్ సెంటర్ భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ పనులను వేగవంతం చేయాలని, ఎక్కడా నాణ్యత లోపించకూడదన్నారు. భరణికోట బాలికల ఆశ్రమ పాఠశాలను పరిశీ లించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ప్రతీ విద్యార్థి బాగా చదువుకొని, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అనంతరం కరజాడ పీహెచ్ సీని పరిశీలించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలోని ఓపి రికార్డులను పరిశీ లించారు. ప్రసవాలకు సంబంధించిన క్యాలెండర్ ను పరిశీలించారు. ఆసుపత్రిలో బయో వ్యర్థాలను లేకుండా చూసుకోవాలని అన్నారు. నందిగాం మండలంలోని సవర లింగుపురం ఆశ్రమ పాఠశాలలను పరిశీలించి, పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి పబ్లిక్ పరీక్షలు దృష్ట్యా పలు సూచనలు అందించారు. పదవ తరగతి అయిపోయాక చదువు ఆపివేయొద్దని ప్రతి విద్యార్థి చదువు కొనసాగించాలని సూచించారు.



అనంతరం పలాస మండలంలోని లొత్తూరు ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలో ఉన్న తాగునీటి సమస్యలు పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మందస మండలంలోని మందస పిహెచ్ సీని మంగళవారం ఐటీడీఏ పీవో పరిశీలించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉండాలని ఆసుపత్రిలో బయో వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని అన్నారు. వైద్య సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని సూచించారు. ఆసుపత్రిలో ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం బుడంబో కాలనీ పిహెచ్ సీని పరిశీలించారు. పీహెచ్ సీలో రికార్డులను పరిశీలించారు. బుడంబో కాలనీ ఆశ్రమ పాఠశాలలో పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన అంశాలపై పూర్తి తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. కిల్లోయి కాలనీ, పట్టులోగాం ఆశ్రమ పాఠశాలలను కూడా పరిశీలించి పదవ తరగతి విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, హెచ్ఎంలు, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలులో జరిగే పీవోడబ్ల్యూ విలీన సభను విజయవంతం చేయండి




**పలాస, మార్చి 4(వార్త):** ఒంగోలులో ఈ నెల 8న నిర్వహిస్తున్న రెండు పిఓడబ్ల్యుల విలీన సభను విజయవంతం చేయాలని జిల్లాలోని రెండు పీవోడబ్ల్యూ సంఘాలు కోరాయి. బుధవారం పలాస మండలం మాకన్నపల్లి గ్రామంలో పీవోడబ్ల్యూ సంస్థల విలీన సభ పోష్టరును పీవోడబ్ల్యూ శ్రీకాకుళం జిల్లా నాయకులు ఆవిష్కరించారు. విలీన సభకు మహిళలు తరలి రావాలని, అన్ని రకాల సహాయ సహకారాలను అందజేయాలని వారు కోరారు. పి ఓ డబ్ల్యు రెండు సంస్థల అధ్యక్షులు యస్.కృష్ణవేణి, బి. ఈశ్వరమ్మలు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యూ శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ మాట్లాడుతూ హిందుత్వ ఫాసిజం పెరుగుతూ దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతు మహిళల హక్కులను పాలకులు కాలరాస్తున్న నేపథ్యంలో సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వం కోసం మార్చి 8ని అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినంగా జరపాలని ఆమె పిలుపునిచ్చారు. రెండు పీవోడబ్ల్యూలు కలిసి భవిష్యత్తులో ఒకే సంస్థగా ఏర్పడి మహిళా సమస్యల ప్రాతిపదిగ్గా ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

ఆవిష్కరణ సభలో రెండు జిల్లా కార్యవర్గ సభ్యులతో పాటు జిల్లా ఉపాధ్యక్షులు కుత్తుం హేమక్క, కోశాధికారి బర్ల జానకి, సైన కళావతి, తెప్పల మహిళా సంఘ సభ్యులు బత్తిని ఉమ, బత్తిని సాయమ్మ, మల్లెల వెంక టమ్మ, గేదెల పూర్ణావతి, పోతనపల్లి హేమావతి, సైన ధనలక్ష్మి, కుత్తుం ధనలక్ష్మి, మోహినమ్మ తదితర పీవోడబ్ల్యూ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మడ్డువలస నిర్వాసిత గ్రామాల సమస్యలు పరిష్కరించాలి

**వంగర, మార్చి 4(వార్త):** మడ్డువలస ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన గుర్తించి సహాయక, పునరావాస చర్యలు తీసుకోవాలని నేషనల్ బీసీ వెల్ఫేర్ అధ్యక్షులు గూడూరు వేంకటేశ్వర రావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన నిర్వాసిత పటువర్ధనం గ్రామాన్ని, మడ్డువలస ప్రాజెక్టును సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నిర్వాసితుల బాధలను ప్రభుత్వాలు గుర్తించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ నిర్వాసితులు సమస్యలను న్యూఢిల్లీలో ఆలిండియా బీసీ కమిషనర్ దృష్టికి తీసు కెల్లనున్నట్లు ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు వెల్లడించారు. ఇల్లు,పంట పొలాలు స్వాదీనం చేసుకోవడంలో చూపిన శ్రద్ధ, నిర్వాసిత గ్రామాలలో మౌలిక పునరావాస ఉపాధి కల్పనలో చూపడం లేదన్నారు.



పటువర్ధనం గ్రామంనకు సంబంధించి పూర్తిగా పునరావాస మౌలిక సదుపాయాలు కల్పించ డంలో ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకోక పోవటానికి గలకారణాలు తెలియజేయాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం జిల్లాఅధికారులు స్పందించి పటువర్ధనంతోసహా మిగతా నిర్వాశిత గ్రామాల్లో సర్వస్వం కోల్పోయన వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆయనతో పలువురు నిర్వాసితులు ఉన్నారు.

# ఉన్నతితో గిరిజనులకు ఉత్తమ ప్రయోజనం



**మందస, మార్చి 4(వార్త):** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని షెడ్యూల్డు కులాలు, తెగలలో వెనుకబడిన కుటుంబాల జీవనోపాదులను మెరుగు పరచడానికి అమలు చేస్తున్న ఉన్నతి పథకం ను సక్రమముగా వినియోగించు కోవడం గిరిజనులకు ఎంతో ఉత్తమమని వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. కుసుమల పంచాయితీ గ్రామ సంఘం పాలకవర్గ సమవేశంలో పాల్గొని మాట్లాడారు. పంచసూత్రాలు పాటిస్తూ,అర్హత కలిగిన గిరిజన ప్రాంతంలో సంఘాలకు గతంలో ఇచ్చిన అప్పులకు కరెక్టుగా రిపేమెంట్ లేనందునే, మళ్ళీ వడ్డీ లేని ఉన్నతి రుణాలు పొందడానికి మీరు అంతా అనర్హులు అయ్యారని అవగాహన కల్పించారు. పొదుపులో ఉన్న నిల్వలను మీటింగ్ పెట్టి అవసరమైన సభ్యులకు అప్పులు ఇవ్వనందునే మీ లో ఎక్కువ మంది మైక్రో ఫైనాన్స్ సంస్థల ద్వారా అధిక వడ్డీలుకు డి.సీ.(డైలీ కలెక్షన్) అప్పులు వాడుకోవలసిన దుస్థితి నెలకొంది అని అవగాహన కల్పిస్తూ, అర్హులందరికీ బ్యాంకు, గ్రామసంఘం స్త్రీ నిధి ఋణాలు మంజూరు చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం గిరిజన జీడి రైతుల కోసం పెట్టిన వన్ దన్ వికాస కేంద్రం నకు మీ పరిధిలో గల జీడి పిక్కలను అందరూ ఇచ్చి ప్రాసెసింగ్ చేయించుకొని తద్వారా లబ్ధి పొందాలని సూచించారు.ఈ కార్యక్రమం లో వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్ స్వామినాయుడు, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజారావు తో పాటు కుసుమల, కొండలోగాం వి.ఓ.ఏలు జగబందు, ఆనంద్, గ్రామసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## మోటారు వాహన చట్టంపై అవగాహన

**ఎల్ఎన్‌పేట, మార్చి 4 (వార్త):** వాహనదారులు నిబంధనలు పాటించకుంటే చట్టపరంగా జరిమానాలతో పాటుగా శిక్షలు తప్పవని సరుబుజ్జిలి ఎస్సై హైమావతి అన్నారు. మంగళవారం ఎల్ఎన్‌పేట జంక్షన్లో వాహనదారులకు నూతనంగా ప్రభుత్వం రూపొందించిన మోటారు వాహన చట్టంపై అవగాహన కల్పించారు. ఈ నందర్భంగా ఆమె మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం, అతివేగం, మద్యతాగి వాహనం నడపడం, వాహన యజమానులు వాహనానికి సంభందించిన ప త్రాలతో డ్రైవింగ్ చేయాలని నూచించారు. అలాగే కొత్త నిభందనల గూర్చి వాహన చోదకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది ఉన్నారు.



- కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో పూర్తిస్థాయిలో బడ్జెట్
- వైసీపీది అంతా విధ్వంసకర, అరాచక పాలన
- గత ప్రభుత్వ పాలనలో 60 శాతం మూలధనం తగ్గింది
- ప్రస్తుతం సుపరిపాలన దిశగా సాగుతున్నాం
- నియోజవర్గ అభివృద్ధిని చేపడుతున్నాం
- నియోజకవర్గంలో 18 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం పూర్తి చేశాం
- అసెంబ్లీలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రసంగం



# బడ్జెట్‌తో.. స్వర్ణాంధ్ర పునర్నిర్మాణం..

**శ్రీకాకుళం, మార్చి 4 (వార్త):** కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి అభివృద్ధి... సంక్షేమం... ఏడాదికి కేటాయింపులు... దీర్ఘకాలిక లక్ష్యాలు.. 'స్వర్ణాంధ్ర-2047' సాధన దిశగా అడుగులు వేసేలా రూపకల్పన చేసిన ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్‌కు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అభినందనలు తెలిపారు. రాష్ట్రాన్ని సుపరిపాలన దిశగా నడిస్తున్న ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే గొండు శంకర్ మంగళవారం ప్రసంగించారు. వైసీపీది అంతా విధ్వంసకర, అరాచక పాలన సాగిందన్నారు. వ్యవస్థలను పూర్తి నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన వ్యయం అవసరమని, ఇప్పుడు పెట్టే మూలధన వ్యయమే (క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్) రేపు సంపద సృష్టిస్తుందని తెలిపారు. అభివృద్ధికి బాటలు వేస్తుందని వివరించారు. మూలధన వ్యయానికి ఖర్చు పెట్టకపోతే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాలా తీస్తుందన్న ప్రాథమిక సూత్రాన్ని పాటించి... దీనికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని స్పష్టం చేశారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం మూలధన వ్యయం కోసం 59 శాతం ఖర్చు చేస్తే, 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం కేవలం 22 శాతం ఖర్చు చేసింది అన్నారు. జగన్ పాలనలో 60 శాతం తగ్గిన మూలధన వ్యయాన్ని కూటమి ప్రభుత్వం ఇప్పుడు గాడిలో పెట్టిందని వివరించారు. పెట్టుబడుల వ్యయాన్ని రెట్టింపు చేసి... ఏకంగా రూ.40,635 కోట్లు కేటాయించిందన్నారు. రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో సంక్షేమానికి పెద్దపీట వేశారని, సూపర్ సిక్స్ సహా మేనిఫెస్టోలోని హామీల అమలుకు బడ్జెట్‌లో ప్రాధాన్యం కల్పించి మాట నిలబెట్టుకునేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తోందని ప్రశంసించారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్... గత ప్రభుత్వ విధ్వంసం తర్వాత ఆర్థిక పరిస్థితులను బేరీజు వేసుకుని ప్రతిపాదించిన గొప్ప బడ్జెట్ అని చెప్పారు. సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సంతులిత బడ్జెట్‌ని ఆర్థిక మంత్రి కేశవ్ ప్రవేశ పెట్టారని కొనియాడారు. పేద, మధ్య తరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అత్యుత్తమమైన బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. వ్యవసాయ రంగంతో పలు రంగాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయింపు వంటివి చూస్తుంటే గత ప్రభుత్వంలా ఓట్ల కోసం కాకుండా రాష్ట్ర దీర్ఘకాలిక ప్రయోజనాలను మాత్రమే దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన అత్యుత్తమమైన బడ్జెట్‌గా ఉందని తెలిపారు. స్థానిక సంస్థల నిధులను పూర్తిగా దుర్వినియోగం చేస్తూ వాటిని ఎటు మళ్లించిందో కూడా తెలయకుండా వైసీపీ పాలన సాగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రూ.2,400 కోట్లు విడుదల చేశారని పేర్కొన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గంలో 2014-19 వరకు ఎంత పనిచేశామో, ఎక్కడైతే టీడీపీ ప్రభుత్వం నిలిపివేసిందో గత ఐదేళ్లుగా అక్కడే ఉండిపోయిందని ఈ రోడ్డులో ఎందరో ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత ఆమదాలవలస- శ్రీకాకుళం రోడ్డును రూ.16 కోట్లతో పూర్తి చేశామని వివరించారు. అలాగే శ్రీకాకుళం నియోజకవర్గంలో 18 కిలోమీటర్ల మేర సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు. గతంలో ధాన్యం కొనుగోలు చేస్తే నాలుగైదు నెలలు గడిచినా రైతుకు సొమ్ము అందే పరిస్థితి ఉండేది కాదని ప్రస్తుతం రూ.24 గంటల్లో వారికి నిధులు జమ చేస్తున్నామని వివరించారు. గతంలో ఇసుక అందుబాటులో లేక ఎందరో భవన నిర్మాణ కార్మికులు పనుల్లేక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ట్రాక్టర్ ఇసుక రూ.ఐదు వేలు పలకగా, ప్రస్తుతం తన ప్రభుత్వం రూ.700కే అందిస్తున్నామన్నారు. ఇది సుపరిపాలన అంటే అని తెలిపారు. గతంలో కౌరవసభగా ఉండేదని ప్రస్తుతం గౌరవ సభగా తీర్చిదిద్దిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

### మత్స్యకారులకు

## త్వరలో భరోసా

- అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధి.. కూటమి ప్రభుత్వం ఆశయమని రాష్ట్ర వ్యవసాయ పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గతంలో 50 ఏళ్లకే పింఛన్ ఇచ్చే వీలు కల్పించిన చంద్రబాబు 2024లో అధికారంలోకి రాగానే పింఛన్‌ను రూ.3000 వేల నుంచి రూ.4000లకు అన్ని వర్గాలతో పాటు మత్స్యకారులకు పెంచారన్నారు. అదేవిధంగా చెరువులు, రిజర్వాయర్లు, నదులపై మత్స్యకార హక్కులకు భంగం కలిగించిన జీవో 217ను రద్దు చేసిన ఘనత కూటమి సర్కార్‌దేనని అన్నారు. మత్స్యకార భరోసాను రూ.10,000 నుంచి 20,000లకు పెంచుతూ కూటమి ప్రభుత్వం అమలుకు చర్యలు తీసుకుందన్నారు. త్వరలోనే ఈ పథకాన్ని గంగపుత్రులకు అందిస్తామన్నారు. మత్స్యకార కుటుంబాలను ఆనందోత్సవాలతో ఉంచడమే తమ సర్కార్ ఆశయమని అన్నారు. బడ్జెట్‌లో కూడ ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తుండడం పట్ల కూటమి శ్రేణులు సైతం అచ్చెన్నాయుడుకు కృతజ్ఞతలు తెలిపాయన్నారు.

# పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- ఐటీడీఏ పీవో సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి సుడిగాలి పర్యటన
- ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష

**మెళియాపుట్టి, మార్చి4 (వార్త):** పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సీతంపేట ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. మెళియాపుట్టి మండలంలోని పలు ప్రాంతాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెళియాపుట్టి మండలంలోని ఎర్రమా నుగూడ, సవర చీడిపాలెం, నందలపాడు గ్రామాల్లో చేపడుతోన్న మల్టీపర్పస్ సెంటర్ భవనాలను పరిశీలించి మాట్లాడుతూ, పను లను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నా రు. పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించరాదన్నారు. భవన నిర్మాణ పనులకు తెచ్చిన ఐరన్ మెటీరియల్, సిమెంట్ ఇటుకలను నాణ్యత పరీక్షించాలని సంబం ధితాధికా రులకు సూచించారు. మల్టీపర్పస్ భవనాల కున్న విద్యుత్ సమస్యలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మెళియాపుట్టి మండలంలోని భరణికోట బాలికల ఆశ్రమ పాఠశా లను పరిశీలించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ, ప్రతీ విద్యార్థి బాగా చదువుకుని, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించా లని సూచించారు. అదే విధంగా పదో తరగతి విద్యార్థుల ప్రీ ఫైనల్ పరీక్షల్లో వచ్చిన మార్కులపై ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించి పలు సూచన లు చేశారు. అనంతరం కరజాడ పీహెచ్‌సీని పరిశీ లించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలోని ఓపీ రికార్డులు, ప్రసవాలకు సంబంధించిన క్యాలెండర్‌ను పరిశీలించారు. ఆసుపత్రిలో బయో వ్యర్థాలు లేకుం డా చూసుకోవాలన్నారు. మరుగుదొడ్లు శుభ్రంగా నుండాలన్నారు. అదే విధంగా నందిగాం మండలం లోని సవర లింగుపురం ఆశ్రమ పాఠశాలలను పరి శీలించి, పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి పబ్లిక్ పరీక్షల దృష్ట్యా పలు సూచనలు అందించారు. పదో తరగతి అయిపోయాక చదువు ఆపివేయొద్దని, ప్రతి విద్యార్థి చదువు కొనసాగించాలని సూచించారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ, విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం పెంపునకు చర్యలు తీసుకోవాలని సూచిం చారు. అనంతరం పలాస మండలంలోని లొత్తూరు ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటా మన్నారు. మందస పీహెచ్‌సీని పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగానుండాలని, ఆసుపత్రిలో బయో వ్యర్థాలు లేకుండా చూసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది అందరూ అందుబాటులోనుండాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలం లో వైద్య సేవలందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలోని తాగునీటి సమస్యను పరిష్కరిస్తామ న్నారు. అనంతరం బుడంబో కాలనీ పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలించారు. మందులకు సంబంధిం చిన రిజిస్టర్‌లో తేడాలుండరాదని ఫార్మసిస్టుకు సూ చించారు. గడువు దాటిన మందులు ఆసుపత్రిలో నుంచరాదన్నారు. అనంతరం బుడంబో కాలనీ ఆశ్రమ పాఠశాలను పరిశీలించి పదో తరగతి విద్యా ర్థినులతో మాట్లాడారు. అందరూ బాగా చదవాలని సూచించారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ, విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన అంశాలపై పూర్తి తర్ఫీదునివ్వాలని సూచించారు. అదే విధంగా కిల్లోయి కాలనీ, పట్టులోగాం ఆశ్రమ పాఠశాలలను కూడా పరిశీలించి పదోతరగతి విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారులు, పాఠశాలల హెచ్‌ఎంలు, ఇంజ నీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.




Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546